
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రతలు గరిష్టం : 28.0 • కనిష్టం : 23.0

ANDHRAJYOTHY

5



నాగర్‌కర్నూల్

జిల్లా వార్తలు

మంగళవారం 12 ఆగస్టు 2025

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి : కలెక్టర్

వనపర్తి రాజీవ్ చౌరస్తా, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): వయసుతో సంబంధం లేకుండా మనుషులు గుండె పోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని వనపర్తి కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సీపీఆర్‌పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీపీఆర్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు తెలుసునని అన్నారు. వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ ఇవ్వాలని సూచించారు.

నీళ్లు దండిగా..
సాగు పండగ




- ఈ ఏడాది ప్రాజెక్టులకు మే నెల నుంచే ప్రారంభమైన వరదలు
- సాధారణం కంటే ఎక్కువ వరద రోజులు నమోదయ్యే అవకాశం
- జూరాల ప్రాజెక్టుకు ఇప్పటివరకు 457 టీఎంసీల వరద నమోదు
- పలు ఎత్తిపోతల పథకాల కింద రిజర్వాయర్లు, చెరువుల్లో జలకళ
- రెండు జల విద్యుత్ కేంద్రాల్లో 426 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

వనపర్తి జిల్లా పానగల్ మండలం అన్నారం వద్ద నాట్లు వేస్తున్న మహిళలు

426 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి..

అనుకున్న సమయం కంటే ఈ ఏడాది ముందుగానే వరదలు రావడంతో విద్యుదుత్పత్తి కూడా భారీగానే జరుగుతోంది. అప్పర్, లోయర్ జూరాల కలిపి ఇప్పటివరకు 426 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. అప్పర్ జూరాల ద్వారా 196 మి.యూనిట్ల ఉత్పత్తి జరగ్గా, లోయర్ జూరాల ద్వారా 230 మి.యూనిట్ల ఉత్పత్తి జరిగింది. ఇంకా సెప్టెంబరు వరకు వరద నమోదయ్యే సూచనలు ఉండటం. భీమా నుంచి కూడా వరద వస్తుండటంతో రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి జరిగే అవకాశం ఉంది. అలాగే రెండేళ్ల క్రితం అప్పర్ జూరాలలో మూడో యూనిట్ మరమ్మతులకు గురైంది. తాజాగా మూడో యూనిట్‌కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. అయితే బ్లాకులను ఎత్తే సమయంలో వాటిలో బురద పేరుకుపోవడంతో కర్ణాటక నుంచి హై స్పీడ్ పవర్ కలిగిన రెండు భారీ క్రెయిన్‌లను తీసుకువచ్చారు. రహదారిపై రాకపోకలను నిలిపివేసి బ్లాకులను పైకి ఎత్తి తిరిగి అమర్చారు. ఇప్పుడు ఆ యూనిట్ ద్వారా కూడా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పర్, లోయర్ జూరాల విద్యుత్ కేంద్రాలు రెండు సమానమైన సామర్థ్యం కలిగినవి అయినప్పటికీ రెండేళ్లుగా అప్పర్ జూరాలలో మూడో యూనిట్ మరమ్మతులకు గురికావడం వల్ల విద్యుదుత్పత్తి తక్కువగా జరుగుతోంది.

మహబూబ్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : స్థానికంగా వర్షాలు ఈ ఏడాది భారీగా లేకపోయినప్పటికీ ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు వరద భారీగానే వస్తోంది. జూలై మొదటి వారమైతేనే ఎగువ నుంచి దిగువకు నీటి విడుదల కావాల్సిన స్థితి ఉండగా ఈ ఏడాది మండు టెండలు ఉంటే మేలోనే వరదలు ప్రారంభమయ్యాయి. నాగార్జున సాగర్ కట్టినప్పటి నుంచి ఇప్పటివరకు జూలైలో గేట్లు తెరవడం ఇదే మొదటిసారి. ఆగస్టు మొదటి వారం వచ్చేసరికే రెండుసార్లు శ్రీశైలం గేట్లు తెరవడం, మూయడం జరిగిపోయాయి. ఇప్పటికీ శ్రీశైలం ప్రాజెక్టుకు 1.57 లక్షల క్యూసెక్కుల వరద వస్తూనే ఉంది. ఉమ్మడి జిల్లాకు వరప్రదాయినిగా ఉన్న జూరాల ప్రాజెక్టుకు ఈ ఏడాది ఇప్పటివరకు 457 టీఎంసీల నీరు వచ్చింది. ఇందులో వాడుకున్నది తక్కువే కాగా సింహభాగం దిగువకు వెళ్లిపోయింది. స్థానికంగా వర్షాలు కురిస్తే ఆరుతడి పంటలను రైతులు ఎక్కువగా సాగుచేసేవారు. కానీ వానాకాలం పంటలకు అనుకూలంగా ఈసారి వర్షాలు కురవలేదు. ఇప్పుడు ప్రాజెక్టుల కింద వరి నాట్లు వేసే పనులు జోరుగా సాగుతుండగా వరద రోజుల్లోనే వానాకాలం పంటలు చేతికి వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే వచ్చిన నీటిని నిలువ చేసుకోకుండా ఎక్కువ రోజులు సాగునీటి శాఖ అధికారులు ఎత్తిపోతల పథకాల పంపులను నిలిపి ఉంచుతున్నారు. ఇది నిర్వహణ లోపమా లేక.. నీళ్ల నిల్వ చేసుకునే సామర్థ్యం లేకపోవడమా అనేది తెలియడం లేదు. నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా 1, 2, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలన్నింటిలోనూ ఇదే పరిస్థితి ఉన్నది. కొన్ని పంపులు పనిచేయకపోగా పనిచేస్తున్నవి కూడా నిలిపి ఉంచాల్సిన దుస్థితి ఉన్నది.



వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి వద్ద జూరాల ఎడమ ప్రధాన కాల్వ

ఎత్తిపోసింది 14.8 టీఎంసీలు..

జూరాల ప్రాజెక్టు దాని కింద ఉన్న ఆయకట్టుకే కాకుండా నాలుగు ఎత్తిపోతల పథకాలకు ఆదెరువు. నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా 1, 2 ఎత్తిపోతల

(మిగతా 6లో..)

పేదల సంక్షేమానికి పెద్దపీట

- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



మునిసిపల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

అచ్చంపేట ఆగస్టు, 11 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనులశాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో రూ.3 కోట్లతో నిర్మించిన మునిసిపల్ కార్యాలయ భవనాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కలెక్టర్ బదావత్ సంతోష్‌లతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోనే ఇంత సుందరమైన మునిసిపల్ భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కృషితోనే ఇంతటి గొప్ప భవనాన్ని నిర్మించుకున్నామని తెలిపారు. ప్రతీ నివాసానికి శుద్ధమైన తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో మురుగు కాల్వలను తప్పకుండా శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ సూచించిన మార్గంలో నేటి యువత పయనించాలన్నారు. విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో యువత ముందువరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ రావులగిరిధర్, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కమిషనర్ మురళీ, సమత సైనికదళ్ అధ్యక్షుడు రెంజర్లరాజేష్, నాయకులు ఉన్నారు.

నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యం

నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్



విద్యార్థికి నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చంపేటటౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం అచ్చంపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని, వీటిని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. 1నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఈ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీహెంఅండ్‌హెచ్‌వో తారసింగ్, తహసీల్దార్ సైదులు, గురుకుల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.



చేనేత వస్త్రాలయ ఉత్పత్తి కేంద్రం

చేనేతకు దక్కేనా చేయూత?

- శిథిలమైన చేనేత ఉత్పత్తి కేంద్రం
- కుటుంబ పోషణకు తప్పని వలస
- రఘుపతిపేట చేనేత కార్మికుల దుస్థితి

7

పట్టించుకోని కొడుకులు

వేధిస్తున్న కోడళ్లు

- 'ప్రజావాణి'లో వృద్ధుల ఫిర్యాదు
- నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఘటనలు
- చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్లు



6

గద్వాల కలెక్టర్‌కు వినతి ఇస్తున్న హుస్సేన్ బీ

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్
- సామాజిక బాధ్యత గుర్తించాలి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

7

కడ'గండ్లు'

- ప్రతీ ఏడాది తెగుతున్న డీ 82 కాలువ
- ఇసుక మేటలతో రైతుల ఆందోళన



వెల్దండ సమీపంలో డీ 82 కేఎల్‌ఐ కాలువ తెగడంతో పొలంలో పేరుకు పోయిన ఇసుక

6

శాంతించని దుందుభీ

- సిర్సవాడ కాజ్‌వే మీదుగా రాకపోకల నిలిపివేత
- ఉధృతంగా ప్రవహిస్తున్న బావాయిపల్లి వాగు



బావాయిపల్లి వాగును పరిశీలిస్తున్న తహసీల్దార్

6

నిర్వాసితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

రుణాల కోసం.. ఎదురు చూపులు



జిల్లాలో జోరుగా సాగైన పత్తి పంట

- వ్యవసాయ రుణాల టార్గెట్ రూ.4,925 కోట్లు
- త్రైమాసానికి ఇచ్చింది రూ.748.67కోట్లు
- నేటికీ ధాన్యం విక్రయ బోనస్ ఇవ్వని ప్రభుత్వం
- చేతిలో డబ్బులు లేక విలవిలలాడుతున్న రైతులు

గద్వాల, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లాలో వ్యవసాయం ఆశాజనకంగా సాగుతోంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది వర్షాలు సీజన్‌కు ముందుగానే కురవడం, ప్రాజెక్టులలోకి వరద రావడంతో కాలువలు నిండుగా పారుతున్నాయి. జూరాల, నెట్టంపాడు, ఆర్డీఎస్ కింద వరి సాగు చేస్తున్నారు. జూలై మాసంలో కొంత లోటు వర్షపాతం నమోదైనా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మెట్టపంటలైన సీడ్‌పత్తి, కమర్షియల్ పత్తిసాగు, మొక్కజొన్న, వేరుశనగ, మిరప, పొగాకు తదితర పంటలు కళకలలాడుతున్నాయి. ప్రస్తుతం రైతులు తీరికలేకుండా వ్యవసాయ పనులలో నిమగ్నమైనప్పటికీ వారికి పెట్టుబడికి డబ్బులు లేక విలవిలలాడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా డబ్బులు విత్తనాలు వేసేందుకే సరిపోలేదు. ధాన్యం విక్రయించిన బోనస్ నేటికీ రాలేదు. పంటలకు భారీగా పెట్టుబడి పెట్టాల్సి ఉంది. కానీ వారికి తగిన విధంగా బ్యాంకులు రుణాలను ఇవ్వడం లేదు. ఈ ఏడాది రూ.6,472కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అందులో ప్రాధాన్యత రంగమైన వ్యవసాయానికే రూ.4,945కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టింది. కానీ బ్యాంకులు ఆమేరకు రుణాలు ఇవ్వడంలో ముందుకు రావడం లేదు.

మొత్తం రుణ టార్గెట్‌లో 15.14 శాతమే..

వ్యవసాయానికి మొదటి త్రైమాసికంలో బ్యాంకులు రూ.748.67కోట రుణాలు మాత్రమే ఇచ్చాయి. ఇది మొత్తం రుణ టార్గెట్‌లో 15.14శాతమే ఉంది. వాస్తవంగా 25శాతం పూర్తి చేయాల్సి ఉంది. ప్రాధాన్యం లేని రంగాలకు మొత్తం టార్గెట్ రూ.728.31కోట్లు ఉంటే ఇప్పటికే రూ.249.65కోట్లను ఇచ్చారు. దాదాపు 34.28శాతం రుణం ఇచ్చేశారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌లకు టార్గెట్ రూ.606కోట్లు ఉండగా ఇప్పటికే రూ.160.13కోట్ల అంటే 26.42 శాతం రుణాలను ఇచ్చారు. ప్రాధాన్య రంగమైన వ్యవసాయం, దాని అనుబంధ సంస్థలకు మాత్రం రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కలెక్టర్ సమీక్షించి రుణాలు అందే విధంగా చూడాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

గత ఏడాది కూడా లక్ష్యం నెరవేరలేదు

గత ఏడాది కూడా బ్యాంకులు ప్రాధాన్యత రంగమైన వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశాయి. మొత్తం టార్గెట్ రూ.5,251.07 కోట్లు. ఇందులో వ్యవసాయానికి రూ.4,821.75కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా బ్యాంకులు రూ.3,978.20 కోట్లు అంటే 82.51శాతం మాత్రమే ఇచ్చాయి. ఇందులో కూడా క్రాప్ లోన్‌లు 77.32శాతం ఇస్తే కాలపరిమితి(టర్మ్) రుణాలు 107.15శాతం ఇచ్చాయి. రైతులకు అత్యవసరంగా పెట్టుబడికి కావాల్సింది క్రాప్ లోన్‌లే.. కానీ బ్యాంకులు వీటిని ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయి. అతిపెద్ద జాతీయ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 100శాతం రుణాలు ఇచ్చినప్పటికీ లీడ్ బ్యాంకుగా ఉన్న యూనియన్ బ్యాంక్ వెనకబడింది. అదే ప్రాధాన్యత లేని రంగాలకు రూ.429.32 కోట్ల రుణాల ఇవ్వాలని టార్గెట్ పెడితే... రూ.774.79 కోట్ల అంటే 180శాతం రుణాలను ఇచ్చాయి. ప్రయార్టీ సెక్టార్‌లోని వీకర్ సెక్షన్‌లకు రూ.554.48 కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెడితే రూ.1,615.27కోట్ల రుణాలు అంటే 291శాతం రుణాల ఇచ్చాయి. సమన్యాయంగా రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు విఫలం అవుతున్నాయి.

టార్గెట్‌ను పూర్తిచేస్తాం

జిల్లాలో రూ.6,472కోట్ల రుణ టార్గెట్ ఉంది. మొదటి త్రైమాసానికి టార్గెట్ పూర్తి చేశాం. వ్యవసాయానికి రుణాలను ఇంకా ఇవ్వాల్సి ఉంది. ఆ పనిలోనే బ్యాంకులు ఉన్నాయి. ఇచిన టార్గెట్లను త్రైమాసాల వారిగా పూర్తి చేస్తాం. అందరికి న్యాయం చేస్తాం.

- శ్రీనివాసరావు, లీడ్ బ్యాంకు మేనేజర్, గద్వాల

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

7

WALK-IN INTERVIEW

రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక దారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

2021 to 2024 PASSED OUT & 2025 PURSUING CANDIDATES

Job Title	Qualification	Age	Stipend (P.M)
Trainee Helper	S.S.C , Inter / ITI (Fitter, Electrical, Diesel Mechanic)	Age 21 - 25 years	Rs. 15,000/-
Trainee Supervisor/ Graduate Apprentice	B.Sc (Chemistry) మొదటి 2 సంవత్సరములు అన్ని సబ్జెక్టులు పాసై 3వ సంవత్సరంలో సబ్జెక్టులు మిగిలిన వారు కూడా అర్హులు.		Rs. 18,000/-
	B.Pharmacy B.Tech (Chemical/Mechanical/ Instrumentation/EIE/EEE) మొదటి 3 సంవత్సరములు అన్ని సబ్జెక్టులు పాసై 4వ సంవత్సరంలో సబ్జెక్టులు మిగిలిన వారు కూడా అర్హులు.		Rs. 20,000/-
	M.Sc (Organic Chemistry/ Analytical Chemistry /Micro Biology)		Rs. 22,000/-
	M.Pharmacy (Pharmaceutical Chemistry/ Analysis/QA/RA)		Rs. 24,000/-

పై అర్హతలు గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టులలో పనిచేయవలసియుండును.

14-08-2025 | PALAMURU UNIVERSITY, Bandameedipally, MAHABOOB NAGAR

Interview Time : 9:00 am to 12:00 noon

సదుపాయములు: 1.బ్యాచ్‌లర్స్‌కు (పురుషులు) ఉచిత వసతి 2.ఉచిత యూనిఫాం 3.అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును 4.భోజన ఖర్చుల్లో రాయితి

Issued by : SSM Manpower Services

Cyberhills Colony, PJR Nagar, Gachibowli, Hyderabad, Telangana.

Contact : 08694-257001

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల అ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల అ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 23-08-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.7-10-107,1వ అంతసు,రాజీవ్ మార్గ్,గద్వాల్,గద్వాల్ జిల్లా-509125.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GADWLPJ2502240004	SAMEENA BEGUM	GIEJAPJ2502280002	TYARAKA RAMAKRISHNA
GIEJAPJ2502280003	TYARAKA RAMAKRISHNA		

వేలం తేది: 23-08-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డి.నం.2-2D6,ఫ్లాట్ నం.1920,2వ అంతసు,తెలంగాణ చౌరస్తా,ప్రశాంత్ రెసిడెన్సీ మెడ్రస్ స్కూల్‌ప్రక్కన రోడ్,మహబూబ్‌నగర్-509001.మహబూబ్‌నగర్‌జిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MHBNRPJ2502110013	K KRISHNAIAH	JADRLPJ2502200005	GHANAPURAM SUJATHA
MHBNRPJ2502190003	GANGANNA		
JADRLPJ2502200003	TAMTAM SWATHI	JADRLPJ2502250003	YATA RAGHAVENDER

వేలం తేది: 23-08-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.15-325,2వ అంతసు, SSV వేదనిలయం, R&B గెస్ట్ హౌస్‌దగ్గర,మెయిన్‌రోడ్,నాగర్ కర్నూల్,నాగర్ కర్నూల్ జిల్లా-509209.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
KLAPRPJ2502150002	RAMUDU KALAMURI	GNKRLPJ2503010004	SRINIVASULU BACHALAKURA

వేలం తేది: 23-08-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.1-6-631A,1వ అంతసు,హైదరాబాద్ రోడ్,నారాయణపేట,నారాయణపేట జిల్లా-509210.నారాయణపేటజిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
NARAPPJ2502150003	BINGI SRINU	NARAPPJ2502280003	VISHWANATHGOUD
NARAPPJ2502240005	BINGI SRINU	NARAPPJ2502280004	VISHWANATHGOUD
NARAPPJ2502240006	VENKATESH KOLU	NARAPPJ2502280002	VISHWANATHGOUD

వేలం తేది: 23-08-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఫ్లాట్ నం.34 147, 1st FLOOR ,High School Road,WANAPARTHY,WANAPARTHY DIS 509103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WANAPPJ2502050008	KOSIKA SWAMY	WANAPPJ2502130007	P RAJESH
KTKTAPJ2502080001	SHIVAKUMAR J	WANAPPJ2411200005	DASTAGIRI YATAKIRI
KTKTAPJ2502120004	J JESSITHA	WANAPPJ2503010002	PASULA CHANDRA SHEKAR

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ సి.హెచ్.కొండల్ రెడ్డి ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.08.2025
స్థలం: మహబూబ్‌నగర్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

HOUSE FOR SALE

★ "Independent House for Sale" 2BHK East Facing 184 Sq yds at Jedcharla. Mob: 9886154400 AJH- 2809

3+1 Scheme
200/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట : 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

నిర్వాసితులకు అండగా ప్రభుత్వం

- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్‌లో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కొల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, రెవెన్యూ, సాగునీటి పారుదల అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్ మండల పరిధిలోని నార్లాపూర్ రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న గ్రామాలు, పునరావాస కాలనీల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్వాసితుల పునరావాసానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు పునరావాస కాలనీల్లో వసతులు, నీరు, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కాలనీల్లో పనుల పురోగతి, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై నివేదికలను అధికారులు మంత్రికి సమర్పించారు. సర్వం కోల్పోతున్న ప్రతీ కుటుంబానికి న్యాయం జరగాలని మంత్రి వారిని ఆదేశించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు తదితరాలపై మంత్రి ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, పాలమూరు - రంగారెడ్డి భూ సేకరణ ప్రత్యేకాధికారి మధుసూదన్ నాయక్, ఆర్డీవో భన్సీలాల్, రెవెన్యూ, సాగునీటి పారుదల శాఖల అధికారులు, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



సిర్సవాడ వద్ద దుందుభి నది కాజ్‌వేపై నుంచి రాకపోకలను నిలిపివేసిన పోలీసులు



ఆగారం, కమలొద్దీన్ పూర్ గ్రామాల మధ్య పొంగిపొర్లుతున్నవాగు

శాంతించని దుందుభీ

- సిర్సవాడ కాజ్‌వే మీదుగా రాకపోకలు నిలిపివేత
- ఉధృతంగా ప్రవహిస్తున్న బావాయిపల్లి వాగు

తాడూరు/ కోడేరు/ ఖిల్లాఘణపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలో దుందుభీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో అధికారులు తాడూరు మండలంలోని సిర్సవాడ కాజ్‌వే మీదుగా రాకపోకలను నిలిపివేశారు. దీంతో కల్వకుర్తి, ఊర్కొండ, మిడ్జిల్ మండలాలకు రాకపోకలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మంది రైతులు దుందుభీకి అటువైపు దాదాపు 1,500 ఎకరాలకు పైగా పంటలు సాగు చేస్తున్నారు. ప్రవాహ ఉధృతి కొనసాగుతున్నందున వారు పొలాలకు వెళ్లలేకపోతున్నారు. దీంతో పంటల పరిస్థితి ఎలా ఉందో అని ఆందోళనకు గురవుతున్నారు. దీంతో పాటు గ్రామాల పరిధిలోని చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయి. దీనికి తోడు ఒకటి, రెండు రోజుల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలతో దుందుభి నది తీర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● కోడేరు మండలంలోని బావాయి పల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వాగు దాటడానికి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లలేకపోతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ సోమవారం వాగును పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరారు. అనంతరం కోడేరు - పసుపుల గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగును ఆయన పరిశీలించారు.

● వనపర్తి జిల్లా, ఖిల్లాగణపురం మండలంలోని ఆగారం, కమాలొద్దీన్‌పూర్ గ్రామాల మధ్య వాగు పొంగి పొర్లడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కల్వర్టుమీదుగా వరద నీరు పారుతుండటంతో అధికారులు రహదారిపై ముళ్ల కంచెలు వేసి వాహనాలను నిలిపివేశారు. మండలంలోని వెనికితండా పంచాయతీ పరిధిలోని మేడిబాయితండాలో కేతావత్‌రాము ఇంటి ప్రహరీ కూలిపోయింది. మండల కేంద్రంలోని హరిజనవాడ పాత ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. పర్వతాపూర్ రోడ్డు కోతకు గురి కావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

నీళ్లు దండిగా.. సాగు పండగ

(5వ పేజీ తరువాయి)



వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి వద్ద నాట్లు వేస్తున్న మహిళలు

పథకాలకు ఈ ప్రాజెక్టు ద్వారానే నీరు వెళుతోంది. సంవత్సరాలుగా కేటాయింపుల మేర నీటిని ఈ ఎత్తిపోతల పథకాల కింద లిఫ్ట్ చేయడం లేదు. కారణం స్టోరేజీ రిజర్వాయర్లు లేకపోవడం ఒకటైతే, వరద వస్తున్న సమయంలో మోటార్లను నిలిపి ఉంచడం మరో కారణంగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేలోనే వరద ప్రారంభం కాగా ఎత్తిపోతల పథకాలను ముందుగానే ప్రారంభించారు. అన్ని ఎత్తిపోతల పథకాలకు కలిపి 14.8 టీఎంసీలను ఇప్పటివరకు ఎత్తిపోశారు. ఇందులో భీమా లిఫ్ట్ 1కు 2.6 టీఎంసీలు, భీమా లిఫ్ట్ 2 కు 2.4 టీఎంసీలు, కోయిల్‌సాగర్ లిఫ్టునకు 1.8 టీఎంసీలు, నెట్టెంపాడు లిఫ్టునకు 8 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీల కారణంగా 4 టీఎంసీలకు గాను ఇప్పటికీ 2 టీఎంసీల నీటినే నిల్వ ఉంచుతున్నారు. కేంద్రం నియమించిన కమిటీ పరిశీలన చేసి వెళ్లినప్పటికీ ఇంకా మరమ్మతుల కోసం నిధుల విడుదల కాలేదు. దీనివల్ల గద్వాల జిల్లాలో మెజారిటీ ఆయకట్టుకు నీరందని పరిస్థితులు ఉన్నాయి. అలాగే ప్యాకేజీ 99, 100 పనులు కూడా ఇంకా పూర్తికాలేదు.

గత సంవత్సరం సీఎం సమీక్ష సందర్భంగా దీనిపై ప్రస్తావన రాగా నిధులు విడుదలను స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. అయినా ఇంకా పనులు పూర్తికాకపోవడంతో ఆయకట్టు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. అన్ని ఎత్తిపోతల పథకాల కింద నీటినిల్వ సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు తక్కువగా ఉండటంతో కేటాయింపుల మేర నీటి వినియోగం జరగడం లేదు.

మూసాపేటకు రానున్న సీఎం

- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం
- త్వరగా పనులు పూర్తి చేయాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యే జీమధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న మూసాపేట ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

మూసాపేట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, మూసాపేటకు వచ్చేనెల 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నారు. వీటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అధికారులకు సూచించారు. మూసాపేట మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్‌తో కలిసి దేవరకద్ర క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై పంచాయతీ కార్యదర్శి మహేందర్, హౌసింగ్ ఏఈ శశిరేఖలతో మాట్లాడారు. మూసాపేటకు 94 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 36 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. 15 ఇళ్ల పైకప్పు పూర్తికాగా, 16 లెంటల్ లెవల్‌లో ఉన్నాయని చెప్పారు. వచ్చేనెల 3వ తేదీలోగా 20 ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని ఎమ్మెల్యేకు తెలిపారు. వచ్చేనెల 3వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి మూసాపేటకు రానున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు, లబ్ధిదారులతో సహపంక్తి భోజనం, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నామాల మచ్చేందర్‌నాథ్, రత్నయ్య, శ్రీనివాస్‌శర్మ, కావలి నారాయణ, ఎండీ కలీమ్, జమీర్, రామచంద్రయ్య, సలాం, సత్యనారాయణ, శ్రీధర్‌కుమార్, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరులో.. మోస్తరు నుంచి భారీ వర్షాలు

మహబూబ్‌నగర్/ గద్వాల/ నారాయణపేట/ నాగర్‌కర్నూల్ టౌన్ ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పాలమూరు జిల్లావ్యాప్తంగా మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం రాత్రి, సోమవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సగటున 27.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మహ్మదాబాద్ మండలంలో అత్యధికంగా 52.1 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరింది. భూత్పూర్ మండలంలో 42.9, హన్వాడలో 37.5, నవాబ్‌పేటలో 34.9, కోయిలకొండలో 33.8, బాలనగర్‌లో 31 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మిడ్జిల్‌లో 35.9, మహబూబ్‌నగర్ రూరల్‌లో 29.2, గండీడ్‌లో 27.4, జడ్చర్లలో 26, దేవరకద్రలో 27.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

● జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో 71.9 మిల్లీమీటర్ల వర్షం కురవగా, ఉండవెల్లిలో 64.5, గట్టులో 41.3, వడ్డేపల్లిలో 40.5, రాజోలిలో 30.5, ఇటిక్యాలలో 28, అయిజలో 19.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

● నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో 68.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. కొత్తపల్లి మండలంలో 62.8, మద్దూరు మండలంలో 32.3, దామరగిద్ద 31.1, గుండు మాల్ 28.3, నారాయణపేట మండలంలో 14.9 మి.మీ. వర్షం కురిసింది.

● వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో 53.4 మి.మీ వర్షపాతం నమోదైంది. ఖిల్లా ఘణపూర్ 50.2, చిన్నంబావి 35.4, వీపనగండ్ల 24.2, గోపాల్‌పేట 17.4, మదనాపూర్, కొత్తకోట 14.4, పెద్దమండడి 12.8 వర్షపాతం నమోదైంది.

● నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలో 52.6 మిల్లీమీటర్ల వర్షం కురువగా చారకొండ మండలంలో 44.6, నాగర్‌కర్నూల్‌లో 40.0, కొల్లాపూర్‌లో 39.4, లింగాలలో 34.2, పెంట్లవెల్లిలో 33.0, బల్మూరులో 32.4, తాడూరులో 30.0, బిజినే పల్లిలో 29.0, వెల్దండలో 25.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

పొంగిపొర్లుతున్న అంకిళ్ల పెద్ద వాగు

- నాలుగు చెక్‌డ్యామ్ అలుగులతో కోయిల్‌సాగర్‌లోకి...



ఉధృతంగా ప్రవహిస్తున్న అంకిళ్ల పెద్దవాగు

కోయిలకొండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎన్నో రోజుల నుంచి వేసి చూస్తున్న వరదనీటి కల సహకారం అయిన వేళ అంకిళ్ల పెద్దవాగు వరదనీటితో జలకళ సంతరించుకొంది. సోమవారం పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొతలాబాద్ నుంచి అంకిళ్ల వాగు వరకు పెద్దవాగుపై నిర్మించిన 4 చెక్‌డ్యామ్‌లు నిండి అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో వాగు వరదనీరు పెరిగి నీరు కోయిల్‌సాగర్‌లోకి కలుస్తున్నాయి. పెద్ద వాగు ప్రవాహంతో కోయిల్‌సాగర్ పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉంది. వాగు పొర్లడంతో దాదాపు పరిసర గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి బోరు బావుల్లో నీరు పెరుగుతున్నది. కోయిల్‌సాగర్‌లోకి పెద్దవాగు నీరు చేరడంతో చేపలను పట్టేందుకు వివిధ ప్రాంతాల నుంచి వాగు వద్దకు తరలి వస్తున్నారు.

కడ 'గండ్లు'



వెల్దండ సమీపంలో తెగిన డీ 82 కేఎల్ఐ కాలువ

- ప్రతీ సంవత్సరం తెగుతున్న డీ 82 కాలువ
- పంట పొలాల్లో ఇసుక మేటలతో ఆందోళన

వెల్దండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఎంజీకేఎల్ఐ ఆయకట్టు రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఎంజీకేఎల్ఐ డీ-82 ప్రధాన కాలువకు ప్రతీ ఏడాది వర్షాకాలంలో గండి పడి సాగునీరు వృథా అవుతోంది. తాజాగా వెల్దండ మండలం సమీపంలోని లక్ష్మాపురం వద్ద కేఎల్ఐ కాలువకు గండి పడటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని జంగారెడ్డిపల్లి నుంచి రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మండలంలోని నాగిళ్ల వరకు డీ 82 కాలువ దాదాపు 65 కిలోమీటర్లు ఉంది. ఈ కాలువ ద్వారా వెల్దండ మండలంలో 29 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. మండలంలోని పోతేపల్లి, గుండాల, బండోనిపల్లి, వెల్దండ, బర్కత్‌పల్లి, చెర్కూర్‌తోపాటు పలు గిరిజన తండాల రైతులు పంటలు సాగు చేస్తున్నారు. చెర్కూర్ సమీపంలోని అటవీ శాఖ భూముల సమస్యను గత ఏడాది పరిష్కరించి, కాలువ తవ్వారు. దీంతో ఈ ఏడాది తొలి సారి మూడు రోజుల క్రితం మండలానికి సాగునీరు చేరింది. కానీ లక్ష్మాపురం వద్ద కాలువకు గండిపడటంతో, ఆ నీరంతా పంట పొలాల్లో చేరి ఇసుక మేటలు పేరుకుపోయి, సాగుకు పనికిరాకుండా పోయాయి. కాలువ మరమ్మతు పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని సాగునీటి శాఖ అధికారులు హామీ ఇచ్చారు.

రెండు ఎకరాలలో ఇసుక మేటలు



కాలువకు సమీపంలోని మా రెండు ఎకరాల పొలంలో వరి సాగు చేశాను. కాలువకు గండిపడడంతో వరదనీరు పంట పొలంలో చేరి, ఇసుకమేట వేసింది. దీంతో పొలం పనికిరాకుండా పోయింది. ఇసుక మేటలను తొలగిస్తేనే మళ్లీ పంటలు సాగు చేసే అవకాశం ఉంటుంది.

- పిల్లి శ్రీను, రైతు, వెల్దండ

మడులు సిద్ధం చేసుకున్నా



సాగునీరు రెండు రోజుల క్రితమే మా గ్రామానికి చేరంది. ఇప్పటికే వరి నాటేందుకు మడులు సిద్ధం చేసుకున్నాను. కానీ కాలువకు గండి పడటంతో వరి నాట్లు మరో పది రోజులు ఆలస్యం అవుతాయి.

- కుడుముల శశిధర్‌రెడ్డి, రైతు, చొక్కన్నపల్లి

హైదరాబాద్ పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు

గద్వాల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలం లత్తీపురం, వీరాపురం గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులను సోమవారం హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరానికి చెందిన బాలికకు ఆ ఇద్దరు యువకులు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో వారు ఆమెతో సన్నిహితంగా మెలిగారు. విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో ఫిర్యాదు చేశారు.

దీంతో పోలీసులు ఇద్దరినీ హైదరాబాద్‌కు తీసుకెళ్లి బాలికకు చూపించగా, వీరాపురం యువకుడిని గుర్తించింది. అతడిని అదుపులో ఉంచుకున్న పోలీసులు, లత్తీపురం యువకుడిని విడిచిపెట్టినట్లు సమాచారం.

రక్తనిధిలో నగదు గోల్‌మాల్..!

- అటెండర్ చేతివాటం, రూ. 1,22,850 స్వాహా
- అటెండర్ తొలగింపు, సూపర్‌వైజర్ సస్పెన్షన్



వనపర్తి జిల్లా కేంద్రంలోని రక్తనిధి కేంద్రం

వనపర్తి వైద్యవిభాగం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా కేంద్రంలోని రక్తనిధి కేంద్రంలో నగదు పక్కదారి పట్టింది. వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొదుతున్న రోగులకు, ప్రమాద బాధితులకు వైద్యుల సూచనల మేరకు రక్తనిధి కేంద్రం నుంచి ఉచితంగా రక్తాన్ని అందిస్తారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రాసెసింగ్ ఫీజ్ రూ. 1,050 తీసుకుని రక్తం ఇస్తారు. తద్వారా వచ్చిన నగదును వారానికి ఒక సారి రక్తనిధి కేంద్ర ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ కేంద్రంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి తన చేతివాటం ప్రదర్శించారు. ఖాతాల్లో జమ చేయాల్సిన సొమ్ములో కొంచెం, కొంచెం పక్కదారి పట్టించాడు. దాదాపు గత 10 నెలలుగా ఈ వ్యవహారం కొనసాగతోంది. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, ఏవోలకు అనుమానం రావడంతో ఈనెల 5న రక్తనిధి ఖాతాపై ఆడిటింగ్ నిర్వహించడంతో విషయం బయటపడింది.

సూపర్‌వైజర్‌కు బదులుగా అటెండర్

రక్తనిధి నగదును ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత సూపర్‌వైజర్‌పై ఉంటుంది. కానీ ఆయన అటెండర్ చేతికి నగదు ఇచ్చి బ్యాంక్‌లో జమ చేయించడం వల్ల అక్రమానికి అవకాశం ఏర్పడింది. జమ చేయాల్సిన నగదులో ప్రతీ సారి కొంత నొక్కేసిన అటెండర్ మొత్తంగా రూ. 1,22,850 స్వాహా చేసినట్లు ఆడిటింగ్‌లో వెల్లడైంది. సంబంధిత వ్యక్తిని విచారించి, రాతపూర్వకంగా వివరాలు తీసుకున్నారు. కాజేసిన సొమ్మును సైతం ఈనెల 7న రికవరీ చేసి, వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ అటెండర్‌ను విధుల నుంచి తప్పించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావు హెచ్చరించారు.

పట్టించుకోని కొడుకులు.. వేధిస్తున్న కోడళ్లు

- 'ప్రజావాణి'లో వృద్ధుల ఫిర్యాదు
- నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఘటనలు
- చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్లు



నారాయణపేటలో వృద్ధురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట/ గద్వాల న్యూటౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : కొడుకు, కోడలు పట్టించుకోవడం లేదు.. అన్నం పెట్టడం లేదు.. మాకు న్యాయం చేయాలంటూ వృద్ధులు ఉన్నతాధికారులను వేడుకున్నారు. నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. నారాయణపేట పట్టణానికి చెందిన వృద్ధురాలు రుక్మిణి నడవలేని స్థితిలో తన ఇద్దరు కుమార్తెల సాయంతో కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టరేట్ మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతుండగా, మద్దూరు సీహెచ్‌సీ తనిఖీకి వెళ్లి, అప్పుడే వచ్చిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆమెను గమనించారు. నేరుగా ఆమె వద్దకు వచ్చి సమస్యను తెలుసుకున్నారు. కొడుకు, కోడలు తనను చూసుకోవడం లేదని, చనిపోయిన తన భర్త ఉద్యోగం పొందిన కొడుకు తిండి పెట్టడం లేదని ఆమె వాపోయింది. కోడలు సూటిపోటీ మాటలతో వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. నడవలేని(షుగర్, నడుం సంబంధిత వ్యాధి వల్ల) తనను పెద్ద కుమార్తె అత్తగారింట్లో వదిలి వెళ్లాడని తెలిపింది. తనకు న్యాయం చేసి, ఆదుకోవాలని కోరింది. స్పందించిన కలెక్టర్ ఆమె కోసం వీల్ ఛైర్ తెప్పించారు. తక్షణ రక్షణ కోసం ఆమెను పట్టణంలోని సఖి కేంద్రంలో చేర్పించాలని అధికారులకు సూచించారు. ఆమె కొడుకుపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో రామచందర్‌ను ఆదేశించారు.

లేని రోగాన్ని అంటకట్టారు

'లేని రోగాన్ని అంటకట్టారు.. ఆస్తిని లాక్కొన్నారు... కలెక్టర్ సారూ... నన్ను మీరే కాపాడాలి' అంటూ ఓ వృద్ధురాలు ప్రజావాణిలో కలెక్టర్‌ను వేడుకున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) తన ఆవేదనను వెల్లబోసుకున్నారు. తనను బాగా చూసు కుంటామని రెండవ కుమారుడు, కోడలు చిన్న ఇస్మాయిల్, సాబేరాబాను నమ్మించారని తెలిపింది. రామాపురం శివారులో తన పేరున ఉన్న 4.26 ఎకరాలను కోడలి పేరుపై, జూలకల్ శివారులోని 2.03 ఎకరాలను కుమారుడి పేరున ఇటీవల గిఫ్ట్ డీడ్ చేయించుకున్నారని చెప్పింది. ఆ తర్వాత వారిద్దరూ తనను మానసికంగా కుంగదీస్తున్నారని తెలిపింది. తనకు అంటరాని రోగం ఉందని ప్రచారం చేసి, తనకు ఎవరూ మంచినీరు ఇవ్వకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఆధార్‌కార్డుతో పాటు ఫోన్‌ను కూడా లాక్కొన్నారని చెప్పింది. తులన్నర బంగారాన్ని తీసుకున్నారని, బ్యాంకు ఖాతాలోని డబ్బును తనను తీసుకెళ్లి డ్రాచే సుకున్నారని తెలిపింది. గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేయాలని కోరుతూ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహనరావు సహకారంతో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ కొడుకు, కోడలిపై చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని ఆమెకు హామీ ఇచ్చారు.

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ, భూత్పూర్ మండల పరిధిలోని 29 గ్రామాలకు బుధవారం తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ ఈఈ డీ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూత్పూర్ మండలంలోని పోతుల మడుగు వద్ద, రాజీవ్ స్వగృహ కాలనీ ఓహెచ్ఆర్‌కు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వనున్నందున 8 గంటల పాటు నీటి సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

క్రైం కార్నర్

వీధి కుక్కల దాడి

» 60 గొర్రె పిల్లల మృతి


మృతి చెందిన గొర్రె పిల్లలను చూపిస్తున్న కాపరి

ఊట్కూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : వీధి కుక్కల దాడిలో 60 గొర్రె పిల్లల చనిపోయాయి. ఈ సంఘటన నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలంలోని ఓబ్లాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. గొర్రెల కాపరులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు దండలి బాలరాజ్, బేళగుంది మాలప్ప, జంబనోల్ల మహేశ్‌లు గ్రామ సమీపంలోని పొలం వద్దనున్న షెడ్డులో గొర్రె పిల్లలను ఉంచి, గొర్రెలను మేపేందుకు తీసుకెళ్లారు. సాయంత్రం వీధికుక్కల గుంపు షెడ్డులో చొరబడి గొర్రె పిల్లలపై దాడి చేయడంతో, చుట్టుపక్కల వారు గమనించి వాటిని తరిమేశారు. కాపరులకు సమాచారం ఇవ్వడంతో వారు షెడ్డు వద్దకు చేరుకున్నారు. అప్పటికే 60 గొర్రె పిల్లలు మృతి చెంది ఉన్నాయి. పశువైద్య అధికారికి తెలపడంతో వైద్య సిబ్బంది జే శివప్రసాద్, అంజనేయులు వచ్చి, గాయపడిన గొర్రెపిల్లలకు చికిత్స చేశారు. గొర్రెల మృతితో రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని కాపరులు తెలిపారు.

కొట్టం కూలి మేకల మృతి ..


మృతి చెందిన మేకలు

మహమ్మదాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగ ర్ జిల్లా, మహమ్మదాబాద్ మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో రేకుల కొట్టం కూలి ఆరు మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు మం జుల ఆదివారం రాత్రి తన పొలంలోని సిమెంట్ రేకుల కొట్టంలో 20 మేకలను కట్టేసి ఇంటికి వెళ్లింది. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొట్టం కూలి పోవడంతో ఆరు మేకలు చనిపోయాయి. మరి కొన్ని మేకలకు గాయాలయ్యాయి. వాటి విలువ రూ. 65 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు చోరీ

కృష్ణ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఒకే రోజు రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటనలు నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్, చేగుంట గ్రామాల్లో జరిగాయి. ఆయా గ్రామాలకు చెందిన ఈశప్ప గౌడ, ఎండీ అప్సర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈశప్ప గౌడ సోమవారం ఉదయం వాహనాన్ని ఇంటి ముందు నిలిపి, లోనికి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చే సరికి వాహనం చోరీకి గురయింది. అలాగే చేగుంట రైల్వే స్టేషన్ సమీపంలో నివసించే అప్సర్ ఇంటి ముందు ఆదివారం రాత్రి ద్విచక్రవహనాన్ని ఇంటి ముందు నిలిపిఉంచాడు. సోమవారం తెల్లవారుజామున బయటకు వచ్చి చూసే సరికి వాహనం మాయం అయ్యింది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఏఈ మృతి

» కొలువులో చేరిన 7 నెలలకే దుర్ఘటన

» ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రమాదం


ఏఈ శివరాజ్ (ఫైల్)

ఊట్కూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగంలో చేరిన 7 నెలలకే ఓ యువకుడిని రోడ్డు ప్రమాదం బలితీసుకున్నది. నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన శ్రీకటి శివరాజ్ (26) అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... బిజ్వార్ గ్రామానికి చెందిన శ్రీకటి బాబు, వెంకటమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు శివరాజ్ తెలంగాణ, అంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని పులిచింతల ప్రాజెక్టులో హైడ్రోపవర్ ప్లాంట్ ఏఈగా 7 నెలల క్రితం ఉద్యోగంలో చేరాడు. ప్రాజెక్టుకు 25 కిలోమీటర్ల దూరంలోని జగయ్యపేటలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. సోమవారం ఉదయం విధి నిర్వహణ కోసం ద్విచక్రవాహనంపై జగయ్యపేట నుంచి బయలుదేరాడు. అదే సమయంలో నైట్ షిఫ్ట్ పూర్తి చేసుకున్న ఉద్యోగులతో వస్తున్న కంపెనీకి చెందిన బస్సు వేగంగా వస్తూ ముచ్చింతల గ్రామ పరిధిలోని కేసీసీ సిమెంట్ ఫ్యాక్టరీకి ఎదురుగా ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. దీంతో శివరాజ్ ఎగిరి బస్సుపై బడటంతో ఇనుపకడ్డీలు ఊపిరితిత్తుల్లో గుచ్చుకొని తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్పృహ తప్పిన అతడిని హుటాహుటిన విజయవాడలోని మెట్రో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ విషయాన్ని ఫ్యాక్టరీ అధికారులు కుటుంబసభ్యులకు తెలపడంతో వారు విజయవాడకు వెళ్లారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు.

వాగులో గల్లంతైన వ్యక్తి మృతి

తెలకపల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని గట్టునెల్లికుదురు సమీపంలో వాగులో పడి ఉత్తర ప్రదేశ్ వాసి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బలియా జిల్లాకు చెందిన డి.నర్సి(64) నెలకుదురులోని క్రషర్‌లో పనిచేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం కిరాణ సామాను కోసం నెల్లికుదురుకి వెళ్లి తిరిగి వస్తుండగా వాగు ఉధృతికి గల్లంతయ్యాడు. సోమవారం ఉదయం సహచరులు వెతకగా ఒడ్డున మృతి చెంది కనిపించాడు. సహచరుడు మనోజ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులపై వేటు

నలుగురి సస్పెన్షన్, ఐదుగురికి చార్జి మెమో, ఇద్దరి తొలగింపు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : డైలీ శానిటరీ రిపోర్టులో తప్పుడు ముఖ గుర్తింపు వివరాలను నమోదు చేసిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథిని ఆదేశించారు. దీంతో ఆయన సోమవారం 11 మంది కార్యదర్శులపై చర్యలు తీసుకున్నారు. ఇద్దరిని విధుల నుంచి తొలగించారు. నలుగురిని సస్పెండ్ చేశారు. మరో ఐదుగురికి చార్జి మెమోలు ఇచ్చారు. విధుల నుంచి తొలగించిన వారిలో గండీడ్ మండలం చిన్నవార్వాల్, కౌకుంట్ల మండలం వెంకంపల్లి కార్యదర్శులున్నారు. నవాబ్‌పేట మండలంలోని కొండాపూర్, అడ్డాకుల మండలంలోని పొన్నకల్, కోయిలకొండ మండలంలోని చంద్రాస్‌పల్లి, జడ్చర్ల మండలం గంగాపూర్ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు వేశారు. దేవరకద్ర మండలంలోని జీనుగురాల, వీర్యానాయక్ తండా, మిడ్జిల్ మండలంలోని చౌటకుంట తండా, మూసాపేట మండలంలోని వేముల గ్రామాల కార్యదర్శులకు చార్జి మెమోలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు డీఎస్‌ఆర్ యాప్‌లో సరైన వివరాలు నమోదు చేయలేని, లేకపోతే చర్యలు తప్పవని డీపీవో హెచ్చరించారు.

చేనేతకు దక్కేనా చేయూత?

» శిథిలమైన చేనేత ఉత్పత్తి కేంద్రం

» కుటుంబ పోషణకు తప్పని వలస

» రఘుపతిపేట చేనేత కార్మికుల దుస్థితి


శిథిలమైన చేనేత సహకార సంఘ భవనం

కల్వకుర్తి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : చేనేతకు చేయూత దక్కేనా అని కార్మికుల కుటుంబాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. గతంలో కళకళలాడిన చేనేత సహకార సంఘం కాలక్రమంలో వైభవాన్ని కోల్పోయింది. దీంతో ఉపాధి కరువైన కార్మికులు కుటుంబ పోషణకు వలస వెళ్లక తప్పని పరిస్థితి నెలకొన్నది. ఇదీ నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట చేనేత కార్మికుల దుస్థితి. రఘుపతిపేట చేనేత వస్త్ర ఉత్పత్తి కేంద్రంలో 80 వరకు పెద్ద మగ్గాలు ఉండేవి. దాదాపు 100 కుటుంబాలు నేత పనిపై ఆధారం పడి జీవనం సాగించేవి.

కేంద్రంలో కండెలు, బీముల త యారీతో జాజాల, అన్నారం, ఉల్పర, సదగోడు, డిండి చింతలపల్లి, నడిగడ్డ, పంజుగుల, గుంటూరు, గౌరారం, తాళ్లపల్లి, కార్వంగ గ్రామాలకు చెందిన అనేక మంది జీవనోపాధి పొందేవారు. చేనేత వస్త్ర ఉత్పత్తి కేంద్రానికి నూలు తీసుకుని వెళ్లి, వస్త్రాలు ఉత్పత్తి చేసి, వస్త్రాలయంలో ఇచ్చేవారు. వస్త్ర తయారీ కేంద్రంలో షర్టు వస్త్రం, చీరలు, తెలవి, కలర్ తుండుగుడ్డలు, లుంగీలు తయారు చేసేవారు.

ప్రతీ శనివారం సందడే సందడి

రఘుపతిపేట గ్రామంలో వారాంతపు సంత శనివారం సందడి సందడిగానే ఉండేది. చేనేత వస్త్ర ఉత్పత్తి కేంద్రంలో తయారైన వస్త్రాలను కొనేందుకు చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్లేవారు. దీంతో ఆయా కుటుంబాలకు చేతినిండా పని, తద్వారా జీవనోపాధి లభించేది. 1946లో ఏర్పాటైన చేనేత కార్మిక సహకార సంఘంలో 960 మంది సభ్యులు ఉండేవారు. 1990 వరకు సాఫీగానే సాగిన వస్త్ర తయారీ ఆ తర్వాత క్రమంగా చతికిలపడింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలక్ష్యంతో చేనేత సహకార సంఘం భవనాలు శిథిలావస్థకు చేరాయి. చేనేత కార్మికులకు ఉపాధి కరువై కుటుంబ పోషణకోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు.

ప్రస్తుతం ఈ ప్రాంత వాసి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో చేనేత కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో రఘుపతిపేట చేనేత వస్త్రాలయం, తయారీ కేంద్రం, సహకార సంఘానికి పూర్వ వైభవం వస్తుందని ఆశిస్తున్నారు. అందుకోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం సహకరించాలి



ప్రభుత్వం స్పందించి సహకరిస్తే మగ్గాలను ఏర్పాటు చేసుకుని వస్త్రాలను తయారు చేసుకుంటాం. సుమారు వంద కుటుంబాలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. ప్రస్తుతం రఘుపతిపేట గ్రామంలో 25 చేనేత కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి చేనేత సహకార సంఘం బలోపేతానికి చర్యలు తీసుకోవాలి. చేనేత ఉత్పత్తి కేంద్రంలో మౌలిక వసతులు కల్పించి, కార్మికులను ఆదుకోవాలి.

- బి.బుచ్చయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు

ప్రత్యేక చొరవ తీసుకోవాలి



రఘుపతిపేట చేనేత సహకార సంఘం, చేనేత వస్త్ర తయారీ కేంద్రాలు శిథిలమయ్యాయి. పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వాటిని పునరుద్ధరించాలి. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలి. ఆనాటి రోజులు మళ్లీ రావాలని కోరుకుంటున్నా.

- మాకం మహదేవ్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

» జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

» సామాజిక బాధ్యత గుర్తించాలి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

» ఉత్సాహంగా సంస్కృతిక, కళా రూపాల పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ బీఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల టౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రానించాలని జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. విద్యావంతులైన పౌరులుగా ఎదిగి, సామాజిక బాధ్యతను గుర్తించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని బాలభవన్ ఆడిటోరియంలో సోమవారం సాంస్కృతిక కళారూపాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'దేశభక్తిని చాటుదాం' నినాదంతో వివిధ అంశాలపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు తదితర జాతీయ వేడుకల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే వారికి ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో కార్యక్రమాలు చేపట్టే ప్రజానాట్య మండలి, విద్యార్థులకు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేలా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. త్వరలోనే గద్వాల పట్టణంలో 500 మంది ప్రేక్షకులు కూర్చునే సదుపాయంతో కొత్త ఆడిటోరియంను అందుబాటులోకి తెస్తామన్నారు. గడచిన వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు 'దేశభక్తి చాటుదాం' అనే నినాదంతో పోటీలు నిర్వహించిన ప్రజానాట్య మండలి, సోమవారం పట్టణంలోని బాలభవన్‌లో సాంస్కృతిక, కళా రూపాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపానంతో అనర్థాలు, సెల్‌ఫోన్ల వినియోగంతో ఎదురయ్యే సమస్యలు, గ్రామీణ జీవన విధానం, మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై విద్యార్థులు ప్రదర్శించి కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలైన విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయరాజు, గద్వాల ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి పాల్గొన్నారు.

ఉపాధి బీమా..కూలీలకు ధీమా

» రూ. 2 లక్షల వరకు ప్రయోజనం

» ఏడాదికి రూ.20 మాత్రమే చెల్లింపు


ధన్వాడ మండలం హన్‌మాన్‌పల్లిలో గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీలు

నారాయణపేట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఆపదలో ఆదుకునేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అమలు చేస్తోంది.

ఉపాధి కూలీగా ఉండి, 18 నుంచి 70 సంవత్సరాల్లోపు వయసు వారు ఈ పథకానికి అర్హులుగా నిర్ణయించారు. సదరు కూలీ ఏడాదికి రూ. 20 ప్రీమియం మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

గాయపడితే లక్ష రూపాయలు

ఉపాధి హామీ పనుల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు కూలీలు గాయపడినా, ఒక వేళ మృతి చెందినా ఈ పథకం ద్వారా బాధిత కుటుంబానికి ప్రయోజనం కలుగుతుంది. బీమా ప్రీమియం చెల్లించిన కూలీలు పని ప్రదేశంలో ప్రమాదం జరిగి గాయపడి, పని చేయలేని పరిస్థితి ఉంటే లక్ష రూపాయలు ఇస్తారు. ఒక వేళ ప్రణాలు కోల్పోతే రూ. 2 లక్షలు బీమా వర్తిస్తుంది.

272 గ్రామ పంచాయతీలు

నారాయణపేట జిల్లాలో 272 గ్రామ పంచాయతీలున్నాయి. జిల్లాలో ఉపాధి హామీ కూలీలు 1,20,962 మంది ఉన్నారు. మొత్తం జాబ్ కార్డులు 1,10,807 ఉన్నాయి. అందులో యాక్టివ్‌గా 50,187 ఉన్నాయి.

రైతులకు అన్యాయం చేయొద్దు

» 'పేట - కొడంగల్' భూనిర్వాసితుల డిమాండ్

» పేరపళ్ళ నుంచి నారాయణపేటకు పాదయాత్ర

» తహసీల్దార్‌కు వినతిపత్రం


తహసీల్దార్ కార్యాలయం ముందు మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి

నారాయణపేట రూరల్, ఆగస్టు11 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోథల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు అన్యాయం చేయొద్దని భూనిర్వాసితుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పేరపళ్ల నుంచి నారాయణపేట తహసీల్దార్ కార్యాలయం వరకు సోమవారం వారు పాదయాత్ర నిర్వహించారు. యాత్రను నిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ఇతర పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని కోరారు. అందుకోసం నెలరోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పేట - కొడంగల్ ఎత్తిపోతలతో ఈ ప్రాంతానికి సాగునీరు అందడం సంతోషదాయకమని, అందుకోసం తమ భూములను త్యాగం చేస్తున్న న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. బలవంతపు భూ సేకరణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాత ఎత్తిపోతల పనులు ప్రారంభించాలని కోరారు.

అనంతరం తహసీల్దార్ అమరేంద్రకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. పాదయాత్రలో బీఆర్‌ఎస్ నాయకుడు అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వేపూరి రాములు, న్యూడెమోక్రసీ నాయకుడు కె.కాశీనాథ్, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి గోపాల్, సీఐటీయూ నాయకుడు బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో పోస్టుల భర్తీకి నేడు డెమో

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లాలోని మైనారిటీ గురుకులాల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. అందుకోసం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లో గల మైనారిటీ బాలుర-2 గురుకుల పాఠశాలలో మంగళవారం డెమో తరగతులు నిర్వహించనున్నారు. టీజీటీ సైన్స్-1 జడ్చర్ల బాలుర, పీజీటీ మ్యాథ్స్-1, అటెండర్-1 జడ్చర్ల బాలుర, పీజీటీ మ్యాథ్స్-1, టీజీటీ సోషల్-1, స్టాఫ్ నర్స్-1 దేవరకద్ర (కొత్తకోట) బాలురు-1, డిప్యూటీ వార్డెన్-1 దేవరకద్ర, కొత్తకోట-1 జూనియర్ కళాశాలలో ఖాళీలున్నాయి. మొత్తం పోస్టులకు 221 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో మొదటి విడతగా 152 మందిని ఎం పిక చేశారు. వారిలో అర్హత సాధించిన వారిని 1 : 5 చొప్పున 35 మందితో తుది జాబితాను సిద్ధం చేశారు. మంగళవారం రాష్ట్ర టీమ్రిస్ ప్రతినిధి, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఫైనల్ డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపిక చేయనున్నారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అభ్యర్థులు గంట ముందే రావాలని రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఖాజాబహొద్దీన్ తెలిపారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు


జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన కొత్తకోట, భూత్పూర్ విద్యార్థులు

భూత్పూర్/ కొత్తకోట ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలో విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటారు. పాలమూరు పట్టణంలోని రేజ్ గార్డెన్‌లో ఈ నెల 10వ తేదిన నిర్వహించిన 4వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో భూత్పూర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ఉమేరా బంగారు పథకాన్ని సాధించింది. ఆమె గాడ్స్ ఆన్ వారియర్స్ షోటో ఖాన్ ఆకాడమీలో శిక్షణ పొందుతోంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కరాటే మాస్టర్ మహ్మద్ ఫెరోజ్ ఆమెను అభినందించారు. అలాగే వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్‌ఆన్ వారియర్స్ చోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు రుకయ్య, కైకశ్, పవన్ కుమార్, భరత్, సిద్ధు, కార్తికేయయాదవ్ బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ అబ్దుల్‌నబీ తెలిపారు.

కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

ఆత్మకూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : జూరాల ప్రాజెక్టు ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని ఎస్‌ఈ శ్రీధర్ తెలిపారు. సోమవారం ఎగువ జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా 3.338 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 213.031 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. దిగువ కేంద్రంలోని ఆరు యూని ట్ల ద్వారా 4.09 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 252 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయినట్లు ఎస్‌ఈ తెలిపారు.


బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

జనంతో కిక్కిరిసిన బస్టాండ్

» సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణాలు

» సీట్ల కోసం మహిళల హైరానా

మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో కిటకిట లాడింది. బస్సుల కోసం పలువురు ఎదురు చూడాల్సి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మీ పథకం ప్రారంభించడంతో మహిళలు రాఖీ పర్వదినం రోజు తమ పుట్టింటికి వెళ్లి అన్నదమ్ములకు రాఖీలను కట్టి ఆశీర్వాదం పొందారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం అధిక సంఖ్యలో మహిళలు రాఖీలు కట్టేందుకు బస్సులలో ప్రయాణం సాగించారు. గత రెండు రోజుల నుంచి బస్సులలో 90 శాతం మంది మహిళా ప్రయాణికులే కనిపించారు. ఆర్టీసీ యాజమాన్యం ఈ సెలవులను గుర్తించి అదనపు బస్సులను నడిపారు. సెలవులు అయిపోవడంతో సోమవారం అధిక సంఖ్యలో ప్రయాణికుల బస్టాండ్ చేరుకొని బస్సుల కోసం ఎదురు చూడడం కనిపించింది. కొందరు బస్సుల్లో సీట్లను దక్కించుకునేందుకు ప్లాట్‌ఫామ్‌లపై ఆగి ఉన్న బస్సుల టైర్ల మీద ఎక్కి టవళ్లు, చేతి రుమాళ్లు వేయడం కనిపించింది.



సదా మీ సేవలో..
అచిరకాలంలోనే ఆశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించండి
గద్వాల జిల్లా :9985404383
మహబూబ్‌నగర్ జిల్లా: 8096677362
నాగర్‌కర్నూల్ జిల్లా :8374394441
నారాయణపేట జిల్లా :9985456557
వనపర్తి జిల్లా :9010937550
పత్రిక పంపిణీలో ఏమైన అసౌకర్యాలు కలిగితే నిస్సంకోచంగా ఫోన్ చేసి తెలియజేయగలరు.
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411170

న్యూస్ బాక్స్

దుకాణాల తనిఖీ

తిమ్మాజిపేట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పురుగుల మందులు, విత్తనాలు అమ్మే దుకాణాన్ని సోమవారం మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పురుగుల మందుకు సంబంధించి శాంపిల్స్ సేకరించారు. ఏఈవో సాయిరాం ఉన్నారు.

పట్టుబడ్డ వాహనాలకు నేడు వేలం

కల్వకుర్తి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పట్టుబడ్డ వాహనాల వేలం పాట మంగళవారం ఉదయం 11గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీఐ వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి సమక్షంలో వేలం ఉంటుందని, ఆసక్తి గల వారు నిర్ణీత రుసుము డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలి



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణయ్య

ఊర్కొండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవి, కార్యదర్శి సరిత, అంగన్‌వాడీ టీచర్ గీత తదితరులు ఉన్నారు.

'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి'

ఉప్పునుంతల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు రాష్ట్రపతి ఆమోదించి పార్లమెంట్‌లో వెంటనే చట్టం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి సాధించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సైదులు, రవి, భరత్, కృష్ణయ్య, బలరాం, జంగయ్య, వెంకటయ్య, నిరంజన్, రాములు, శివ ఉన్నారు.

డ్రైనేజీలు నిర్మించాలి

కొల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. మండల కార్యదర్శి శివ వర్మ మాట్లాడుతూ... మునిసిపాలిటీ పరిధిలో డ్రైనేజీలు లేక మురుగు రోడ్లపైన పారుతోందని పేర్కొన్నారు. పట్టణంలో వర్షాలు వస్తే రోడ్లు మొత్తం బురదమయం అవుతున్నాయన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలలో వెంకటస్వామి, ఎల్లయ్య, రామకృష్ణ, రాముడు, కృష్ణ పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

తాడూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తుమ్మలసూగురు గ్రామాన్ని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు దత్తత తీసుకుని వ్యవసాయ పంటలపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ముఖ చిత్రం వేసి ఏఏ రకాల పంటలు ఎంత సాగవుతున్నాయన్న అంశంపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో రావేప్ విద్యార్థులతోపాటు రైతులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కల్వకుర్తి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : లారీ డ్రైవర్ చాకచక్యంతో స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలో సిల్వర్ జూబ్లీ క్లబ్ ఎదుట బళ్లారి నుంచి హుజూర్‌నగర్‌కు సిమెంట్ లారీ వెళ్తుంది. అదే క్రమంలో ప్రైవేట్ స్కూల్‌కు చెందిన మినీ బస్సు 18 మంది చిన్నారులతో హైదరాబాద్ చౌరస్తా నుంచి సిల్వర్ జూబ్లీ క్లబ్ ఎదుట క్రాస్ అవుతుంది. ఈక్రమంలో వేగంగా వస్తున్న లారీ స్కూల్ బస్సును ఢీకొట్టబోయే క్రమంలో డివైడర్ వైపు తప్పించడంతో సైడ్ మిర్రర్ పగిలిపోయింది. బస్సులో ఉన్న చిన్నారులకు ప్రమాదం తప్పింది. లారీ ముందు భాగం కొంత దెబ్బతింది.

బీమా చేయించుకోవాలి

తాడూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలో కొత్తగా భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్న 2,845 మంది రైతులు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సందీప్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. తమ ధ్రువపత్రాలతో స్థానికంగా ఉండే వ్యవసాయ విస్తరణాధికారి వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. రైతు బీమా ఉన్న వారు సవరణలు చేసుకోవాల్సి ఉంటే వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బ్రిడ్జి నిర్మాణం జరిగేనా?

- పదేళ్లుగా కేఎల్ఐ నీటి రాకతో రాకపోకలకు ఇక్కట్లు
- పొలాలకు వెళ్లాలంటే అదనంగా 18 కి.మీ.ల ప్రయాణం



ఖానాపూర్ పెద్ద చెరువు అలుగు ప్రవహిస్తుండడంతో నిలిచిన వాహనదారులు

బిజినేపల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : పదేళ్ల క్రితం కేఎల్ఐ నీటితో చెరువులు, కుంటలు నింపడంతో అన్నదాతలు సంబరాలు చేసుకున్నారు. కానీ మండలంలోని ఖానాపూర్ చెందిన రైతులకు మాత్రం శాపంగా మారింది. ఖానాపూర్ శివారు భూములు అంతా గ్రామంలోని చెరువు అలుగుకు అటు వైపు ఉన్నాయి. కేఎల్ఐ నీటితో ఏడాది పొడవున చెరువు నిండకుండలా ఉంటుంది. దీంతో పొలాలకు వెళ్లేందుకు రైతులకు, నందివడ్డెమాన్, నల్లవెల్లి, తూడుకుర్తి, సల్కేర్‌పేట, శ్రీపురం గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకు ముందు కేవలం విస్తారంగా వర్షాలు కురిసి చెరువు నిండి నాలుగైదు రోజుల మాత్రమే అలుగు పారేది. ఆతర్వాత నీటి ప్రవాహం తగ్గిపోవడంతో రాకపోకలు యథావిధిగా సాగిస్తున్న క్రమంలో పెద్ద సమస్యగా అనిపించకపోయేది. ఎప్పుడైతే కేఎల్ఐ నీటితో చెరువును నింపడంతో రోడ్డు మునిగిపోతుంది.

ఎన్నోసార్లు విన్నవించినా..

ఏడాది పొడవున చెరువులో నీళ్లు నిండుగా ఉండడంతో రోడ్డు నీట మునిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని అప్పటి ఎమ్మెల్యే దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వెళ్లేందుకు పాలెం, బిజినేపల్లి, నంది వడ్డెమాన్ గ్రామాల మీదుగా 18 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. అంతదూరం ప్రయాణించేందుకు వ్యయం పెట్టుకోలేక పొలాలను బీడులుగా వదిలేయాల్సి వస్తుందని వాపోతున్నారు. అధికారులు ఖానాపూర్ పెద్ద చెరువు అలుగు సమీపంలోని రోడ్డును పరిశీలించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, రవాణా సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోలేదు



ప్రజాప్రతినిధులకు ఎన్నోమార్లు రైతులతో కలిసి వినతిపత్రాలు ఇచ్చాం. గతంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి బ్రిడ్జి నిర్మాణం అవసరాన్ని వివరించగా నిర్మిస్తామని చెప్పిన కార్యరూపం మాత్రం దాల్చలేదు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేస్తే రైతులకు, ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయి.

- తిరుపతయ్య, మాజీ సర్పంచ్, ఖానాపూర్

చుట్టూ తిరిగి రావాల్సిందే..



చెరువులో ఏడాది పొడవున నీళ్లు ఉండడంతో రోడ్డు మునిగిపోతుంది. పొలాలకు వెళ్లాలంటే 18కి.మీ. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది. చాలా మంది రైతులు నీటిలో ఈదుకుంటూ పొలాలకు వెళ్తున్నారు. నంది వడ్డెమాన్, నల్లవెల్లి, తూడుకుర్తి, శ్రీపురం గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

- జగ్గని నిరంజన్, రైతు, ఖానాపూర్

చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

- కాలువను ధ్వంసం చేస్తే ఉపేక్షించేది లేదు
- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



తెగిపోయిన డీ-82 కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ సాగునీటి కలలనుసాకారం చేసేందుకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ సమీపంలో గండి పడిన కేఎల్ఐ కాలువను స్థానిక నాయకులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కాలువను ధ్వంసంచేస్తే ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన హామీమేరకు చివరి ఆయకట్టు నాగిళ్ల వరకు సాగునీరు అందించే క్రమంలో కొందరు దురుద్దేశంతో కాలువను ధ్వంసం చేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఎంతో శ్రమపడి, రూ.కోట్లు వెచ్చించి సుదూర ప్రాంతం నుంచి సాగునీటిని అందిస్తున్నామని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నంపెట్టే రైతులు ఎంతమాత్రం ఈ చర్యలకు దిగరని అన్నారు. ప్రస్తుతం గండిపడ్డ చోట కాలువకు డైవర్షన్ ఇచ్చి వారంరోజులలో మరమ్మతు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బాలాజీసింగ్, ఇరిగేషన్ ఎస్ఈ పార్థసారధి, ఈఈ శ్రీకాంత్, డీఈ శ్రీకాంత్, సంజీవ్‌కుమార్, భూపతిరెడ్డి, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

కల్వకుర్తి: రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని మార్చాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌ను, హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు ఎవరూ నమ్మాల్సినవసరం లేదని ఎమ్మెల్యే కోరారు. డీఈవో రమేష్‌కుమార్, తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో ఎస్.వెంకట్రాములు, నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, సంజీవ్‌కుమార్ యాదవ్, విజయ్‌కుమార్‌రెడ్డి, వైద్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ మాత్రలు

- జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు



పాలెంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు

బిజినేపల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేపట్టినట్లు జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు తెలిపారు. మండలంలోని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మాత్రలు వేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 6,196 మంది విద్యార్థులకు దాదాపు 91 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. నులిపురుగుల నివారణకు మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. నులిపురుగులు కడుపులో పెరిగి పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు పలు అనారోగ్యాలు కలుగజేస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, ప్రసన్న, తేజస్విని, మేఘనారెడ్డి, రమేష్ కుమార్, అశోక్‌కుమార్, బాలమణి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి

తాడూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : కూచకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య బృందం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను సోమవారం పంపిణీ చేశారు. ప్రవీణ్, రజిత, రాజేశ్వరి, సునీత, విద్యార్థులు, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేశారు. ఎస్‌వో సువర్ణ, వైద్య సిబ్బంది వెంకటేష్, అశోక్, మనీషా పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని వైద్యాధికారి సుష్మ అన్నారు. మండలంలోని పాఠశాలల్లో సోమవారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఫార్మాసిస్టు బాలరాజు, ప్రత్యేక అధికారి సుజాత, వైద్య సిబ్బంది ఉన్నారు.

తెలకపల్లి: నులిపురుగుల నిర్మూలనకు కలిసికట్టుగా కృషిచేద్దామని వైద్యాధికారి సంధ్య పిలుపునిచ్చారు. 7,562 మందికి మాత్రలు వేసినట్లు తెలిపారు.

చారకొండ: మండలంలో వైద్యాధికారి మంజుభార్గవి ఆధ్వర్యంలో 2,916 మంది విద్యార్థులు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఉప్పునుంతల: ఉప్పునుంతలలోని బాలుర ప్రాథమిక పాఠశాలలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్యాధికారి స్వప్న మాత్రలు వేశారు. హెచ్ఎం శ్రీనివాసులు వెంకటేశ్, చందన, సంగీత పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు



సింగిల్‌విండో కార్యాలయం వద్ద క్యూలో నిల్చున్న రైతులు

వెల్దండ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులకు యూరియా కొరత వేధిస్తుంది. సింగిల్ విండో కార్యాలయం ద్వారా యూరియాను అందిస్తుండగా, ఎకరాకు కేవలం ఒకటే యూరియా బస్తా ఇస్తుండడం, రైతు తమ పాసుపుస్తకాలను తీసుకుని వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో సోమవారం రైతులు అంతంతమాత్రంగా సరఫరా అవుతున్నయూరియా కొరకు బారులుతీరి నిలబడాల్సి వస్తుంది. అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలని, కేవలం ఒకటే బస్తా ఇస్తే ఎంతమాత్రం సరిపోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన

కొల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమశిల పర్యాటక ప్రాంతంలో కృష్ణానది తీరాన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని ఉమ్మడి జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు బాలప్ప, ప్రధాన కార్యదర్శి గున్‌రెడ్డి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం కృష్ణానది తీరాన స్థల పరిశీలన చేశారు. అధికారులను, సోమశిల గ్రామ పెద్దలను కలిసి, వివాదాలకు తావు లేకుండా స్థల పరిశీలనలు చేస్తామని అధ్యక్షుడు బాలప్ప, ప్రధాన కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో సురేందర్ సింగ్, గోవింద్‌గౌడ్, వినోద్‌కుమార్ రెడ్డి, భాస్కర్, శివ, శ్రీను, ఖాదర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చాలి: బీజేపీ



మాట్లాడుతున్న మొగిలి దుర్గాప్రసాద్

కల్వకుర్తి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపర్చాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి హామీలు అమలుపర్చాలని డిమాండ్ చేస్తే, కాంగ్రెస్ నాయకులు విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాబీదేవ్, రాంభూపాల్‌రెడ్డి, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, నరసింహ, రవిగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి

తిమ్మాజిపేట, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం అందజేస్తున్న బిల్లులు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఖాజా తెలిపారు. మండలంలోని హనుమాన్‌తండాలో ఇందిరమ్మ ఇల్లు బేస్‌మెంట్ వరకు పూర్తి చేసిన పనులను పరిశీలించి సోమవారం బేస్‌మెంట్ బిల్లు ఖాతాలో జమ చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలిపారు. పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు.

ఉద్యోగులను బదిలీ చేయాలి: బీఎస్పీ

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఏర్పడిన నాటి నుంచి బదిలీ కాకుండా పలు శాఖల్లో పాతకుపోయిన కింద స్థాయి ఉద్యోగులు, సిబ్బందిని బదిలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో వివిధ ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో సరుకుల పంపిణీకి కొత్త టెండర్ విధానం రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని కోరారు. పట్టణంలోని కలెక్టర్ పాత క్యాంపు కార్యాలయాన్ని ఆర్అండ్‌బీ అతిథి గృహంగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో పరశురాం, కల్యాణ్, రాజు, శంకర్, సురేష్, సాయిబాబు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు ఇవ్వాలి

కోడేరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

పేదలందరికీ అండగా ప్రభుత్వం



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్స్ అందజేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ కౌన్సిలర్ షేక్ రహీంపాషా, నాయకులు

- లబ్ధిదారులను డబ్బులు అడిగితే చర్యలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పర్యటన చేసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మంత్రి పరిశీలించారు. మంజూరైన లబ్ధిదారులతో చర్చించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. లబ్ధిదారుల జాబితాను మంత్రి వార్డు ప్రజల ముందు బహిర్గత పరిచి వీరికి ఇల్లు మంజూరు చేయాలా ప్రజల ఆమోదం పొందిన తరువాతే మంజూరుకు మంత్రి ఆమోదం తెలిపారు. లబ్ధిదారుల నుంచి అధికారులు, నాయకులు డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇచ్చిన వారిపై తీసుకున్న వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రావు, హౌసింగ్ ఏఈ రాజవర్ధన్‌రెడ్డి, మేకల రమ్య, మహమూదా బేగం, నరసింహారావు, షేక్ రహీం పాషా, శ్రీదేవి, గౌతమ్ గౌడ్, కరుణ, శిరీష, లక్ష్మి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం

విధులపై నిర్లక్ష్యం వహించిన కొల్లాపూర్ తహసీల్దార్ విష్ణువర్ధన్ రావును వెంటనే సస్పెన్షన్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయం వద్ద అధికారులతో నిర్వహించిన సమీక్షలో కుడికిల్ల గ్రామానికి చెందిన రైతులు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు, అర్జునయ్య, శంకరయ్యకు చెందిన 4.16 ఎకరాల భూమిని వారికి తెలియకుండానే తిర్నంపల్లికి చెందిన కొంతమంది రికార్డులు మార్చుకొని భూమి తమ పేరుపై చేసుకున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏడు నెలల క్రితం తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మంత్రి వివరణ కోరగా.. రెండు సార్లు నోటీసులు ఇచ్చామని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉన్న తహసీల్దార్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని 72 గంటల్లో కుడికిల్ల రైతులకు న్యాయం చేయాలని తెలిపారు.

క్రమశిక్షణతో చదివితే భవిష్యత్ మీదే



విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే భవిష్యత్ మీదే అవుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో సమకూర్చిన ఐడీ కార్డులు, టై, బెల్టులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వం మండలానికి రెండు తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లు మంజూరు కావడం హర్షిందగ్గ విషయమన్నారు. ఈ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందనుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో మురళిమోహనాచారి, హెచ్ఎంలు రమా, శశాంకొరెడ్డి, రమేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, జనార్దన్, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ, నాయకులు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ

కందనూలు, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ, జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ.ఫయాజ్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్‌లో మహాసభలు జరుగుతాయని తెలిపారు. మహాసభల విజయవంతానికై కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆనంద్‌జీ, శివశంకర్, శ్రీనివాస్, శివుడు, లక్ష్మీపతి, కిరణ్ కుమార్, గోపాల్, గోపిచారి, వెంకటస్వామి, శేఖర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో బొలెద్దుల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పార్టీ అమలు చేయనున్న నిర్ణయాలు చర్చిస్తారని ఆయన తెలిపారు.

ధాన్యం డబ్బులు ఇప్పించాలి

- కలెక్టరేట్ ప్రజావాణిలో రైతుల వినతి



కలెక్టరేట్ వద్ద జనుంపల్లి గ్రామానికి చెందిన రైతులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): గ్రామ మహిళా సమాఖ్య ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన డబ్బులు నేటికి అందలేదని, తక్షణమే ఇప్పించాలని కోరుతూ కోడేరు మండలం జనుంపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 14 మంది రైతులకు దాదాపు రూ.12 లక్షల రావాల్సి ఉందని, ఈ డబ్బులు వచ్చినా గ్రామంలో కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న కొందరు వ్యక్తులు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు తెలిసిందని వినతిలో పేర్కొన్నారు.

భూమి విరాసత్ చేయడం లేదు



మా నాన్న పేరు మీద 4.10 ఎకరాల భూమిని విరాసత్ చేయమని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని లింగాల మండలం శాయిన్‌పేటకు చెందిన రైతు పత్లావత్ లక్ష్మా ఫిర్యాదును అందజేశారు. మా నాన్న పేరా ఉన్న భూమిని ధరణిలో చేర్చినప్పుడు ఇతరుల పేరు మీదకు అక్రమంగా పట్టా చేశారు. తమ భూమిని తమకు చేసి న్యాయం చేయాలని కోరారు.

ఇల్లు మంజూరు చేయండి

పూరి గుడిసెలో జీవిస్తున్న తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాల ని కోరుతూ వంగూరు మండలం ఇప్ప పహాడ్ గ్రామానికి చెందిన కేశమోని నిరంజనమ్మ వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు పథకానికి తాను అర్హురాలైనా గ్రామంలోని కొందరు తనను బెదిరించి ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని వినతిలో పేర్కొన్నారు.

కలెక్టరేట్ ప్రజావాణికి 22 వినతులు

కలెక్టరేట్ ప్రజావాణికి 22 వినతులు వచ్చాయి. వినతులను అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం స్వీకరించి విచారణ కోసం సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలో సోమవారం పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు వచ్చినట్లు డీసీఆర్‌బీ డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. ఫిర్యాదుదారులతో డీఎస్పీ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.